# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

### 26-యేసు నీటిమీద నడచుట

### (JESUS WALKS ON WATER)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color

## 26-యేసు నీటిమీద నడచుట

(JESUS WALKS ON WATER)



## *26-యేసు నీటిమీద నడచుట* (JESUS WALKS ON WATER)

*మత్తయి 14:22-23*

యేసు అనుచరులు సరస్సును దాటుటకు ఒక దోనెలో ప్రయాణము చేయుచుండిరి. వారు సరస్సు మధ్యలో ఉండగా వారిమీదకు తుఫాను వచ్చెను. ఆపడవ నీటితో నిండి మునిగి పోసాగెను. వారు ఆపదలో ఉన్నారని ఎరిగిన యేసు, నీటిమీద నడచుకుంటూ వారియొద్దకు వచ్చెను. నీటిమీద ఎవరును నడువలేరు. కాని ఆ నీటినే సృజించిన యేసు తాను కావాలనుకుంటే ఆ నీటిమీదనే నిలబడగలడు మరియు నడువగలడు. ఆ పడవలో ఉన్న పేతురు తాను కూడా నీటిమీద నడవాలని కోరుకున్నాడు. పేతురు అందుకు ప్రయత్నించగా, ఒక పెద్ద అల అప్పుడు వచ్చినందున దానిని చూచి పేతురు భయపడి మునిగి పోసాగినాడు. అప్పుడు యేసు పేతురు దగ్గరకు వెళ్ళి మునిగిపోతున్న పేతురును తన చేతితో పట్టుకొని రక్షించినాడు. తరువాత యేసు ఆ తుఫానును గద్దించి ఆపివేసి ఆ పడవలో ఉన్నవారందరిని రక్షించినాడు.

ప్రార్థన

ప్రభువా! సమస్త ప్రమాదములనుండి నీవు నన్ను కాపాడగలవని నమ్ముచున్నాను. నేను దీనిని ఎల్లప్పుడు నమ్ముటకు సహాయము చేయుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మార్కు 5:36

"భయపడకుము, నమ్మికమాత్రము ఉంచుము."

# బైబిల్ లోని జీవులు



## బాతు

నీటి బాతు నీటిలోనుండి పైకి ఎగురుట ప్రారంభించుటను నీవు ఎప్పుడైనా చూచితివా? అది తన రెక్కలను నీటిపై టప టప కొట్టుచూ ఎగురుటకు సరిపోయినంతా దూరము వచ్చువరకు అలాగే నీటిపై పరుగెడుచుండును.

ఈ నీటి బాతు దోనెలో ఉన్న తన స్నేహితులను కలుసుకొనుటకు నీటిపై నడచి వచ్చుచున్న యేసును జ్ఞాపకము చేయుచున్నది. యేసు తాను నీటిపై నడచి వచ్చుట ద్వారా తాను నిజముగా ప్రత్యేకమైనవాడినని మరియు తాను నిజమైన దేవుడినని తెలియ పరచుచున్నాడు.

# కీర్తనలు 69:1-3,18

1 దేవా, నా కష్టాలన్నిటి నుండీ నన్ను రక్షించుము.
నా నోటి వరకు నీళ్లు లేచాయి.
2 నిలబడి ఉండుటకు ఏదీ లేదు. నేను మునిగిపోతు
న్నాను. కింద బురదలోకి దిగజారిపోతున్నాను.
లోతైనజలాల్లో నేనున్నాను. అలలు నా చుట్టూకా
ట్టుకొంటున్నాయి. నేను మునిగిపోబోతున్నాను.

3 సహాయం కోసం పిలిచి పిలిచి నేను బలహీనుడ
నౌతున్నాను. నా గొంతు నొప్పిగా ఉంది. నా
కళ్లకు నొప్పి కలిగినంతవరకు నేను నీ సహాయం
కోసం కని పెట్టి చూశాను.

18 వచ్చి నా ఆత్మను రక్షించుము. నా శత్రువులనుండి
నన్ను తప్పించుము.

Translated by CLCI Bible College - Nidubrolu